GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 19 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# చెరువులో చేపలు.. వలలు లేక ఇబ్బంది పడుతున్న, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది..!?

- కాసింత వర్షానికే ఎంపిడివో కార్యాలయం ముందు నిలిచిన వర్షపు నీరు..
- దస్త్రాలు తడవకుండా చెప్పులు చేతబట్టి లోపలికి వెళ్తున్న పబ్లిక్.
- మండల అభివృద్ధి దేవుడెరుగు, నీటి నిల్వ సంగతేంటి మరి..!!
- తమకేమి పట్టింపు లేదన్న విధంగా వ్యవహరిస్తున్న అధికారులు..!!

2లో



# ఇది ఆడబిడ్డల ప్రభుత్వం

సత్తుపల్లి: ఎవరికి ఓటు వేశారు, ఏ పార్టీ, ఏ కులం అని అడగకుండా పేదరికమే అర్హతగా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా.. ఆడబిడ్డల అభ్యున్నతే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సత్తపల్లిలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అధ్యక్షతన నిర్వహించిన ఇందిరమ్మ మహిళాశక్తి సంబు రాల్లో ఆయన మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి రైతులకు ఉచిత కరెంట్ అందిస్తే తమ ప్రభుత్వం 200యూనిట్ల మేర ఉచిత విద్యుత్ ఇస్తోందని, వైఎస్సార్ హయాంలో మహిళా సంఘాలకు అమలైన పావలా వడ్డీ రుణాలను సైతం పునరుద్ధరించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని లోపాలను సరిచేస్తూ.. ఎన్నికల సమయంలో చెప్పినవి, చెప్పనవి కూడా ఏడాదిన్నరలో అమలుచేశామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తున్నామని వివరించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అరకొరగా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసిందే తప్ప పేదలకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన చేయలేదని పొంగులేటి విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడే డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరిట హడావుడి చేసిన ఆ పార్టీ నేతలు ఏటా రెండు లక్షలు ఇళ్లు ఇచ్చినా పదేళ్లలో 20లక్షల మంది పేదలకు లబ్ధి జరిగేదని చెప్పారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



గండిపేట్(క్రైం మిర్రర్): ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఓ వ్యక్తిద ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాటేదాన్ టీఎన్‌జీవోస్ కాలనీలో ఆనంద్‌రెడ్డి(41) తన కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. గత కొంత కాలంగా ఆర్థికభారంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మున్సిపల్ కమిషనర్లు ఉదయాన్నే వార్డుల్లో తిరగాలి: పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్.

- ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలి.
- వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల డ్రైనేజీలు గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.
- యాక్షన్ ప్లాన్ ప్రకారం వన మహోత్సవంలో మొక్కలు నాటాలి.
- జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష.

2లో

# చెరువులో చేపలు.. వలలు లేక ఇబ్బంది పడుతున్న ఎంపిడివో కార్యాలయ సిబ్బంది..!?

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మండలాన్ని అభివృద్ధి చేసే ఎంపిడివో కార్యాలయం, నేడు వర్షపు నీటితో తడిసి ముద్దవుతుంది. కాసింత వర్షపు నీటికే చెరువును తలపిస్తున్న, కార్యాలయ ప్రాంగణంను చూసి అటుగా వెళ్తున్న బాటసారులు నోరు కొట్టుకుంటున్నారు. ఇంట్ల గెలిచి రచ్చకెక్కాలంటూ కామెంట్స్ చేస్తున్నారు. మండలాన్ని అభివృద్ధి చేసేది దేవుదెరుగు, ముందు కార్యాలయాన్ని సక్కదిద్దుకోండి అంటూ సెటైర్లు వేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయం అంటే అధికారులకు సైతం కనీస గౌరవం లేదని హెదేవా చేస్తున్నారు. నెలాకరిన తమకు జీతాలు వస్తే చాలనుకునే అధికారుల పని తీరుపై మండల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. చెరువు నిండి చేపలు పట్టడానికి, అధికారులకు వలలు కరువయ్యాయా అని అనుకుంటున్నారు చూపరులు. కనీస బాధ్యత లేకుండా చేస్తున్న అధికారుల పని తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రెండు త్రిప్పుల మట్టిపోసి నీళ్లు నిలబడకుండా చేసే స్తోమత లేని అధికారులు, ఇక ప్రజా సమస్యలు ఏ విధంగా తీరుస్తారని అనుకుంటున్నారు. ఇక చెరువును తలపించే ఎంపిడివో కార్యాలయం ఆవరణ నుండి, చెప్పులు చేత పట్టుకొని, దస్త్రాలు తడవకుండా ప్రజలు, వికలాంగులు, వృద్ధులు ఆఫీస్ లోపలికి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. భారీ వర్షాలకు ఇంకా ఇబ్బంది జరగకముందే,



వ్యవస్థను భద్రం చేసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇంట్ల గెలిచి రచ్చ గెలవాలని, మొదట తమ పనితనం శుద్ధిగా ఉంటేనే ప్రజలు అధికారులను నమ్ముతారని అనుకుంటున్నారు. ఇవేమి తమకు పట్టింపు లేదనే విధంగా ప్రవర్తిస్తున్న, అధికారుల తీరును మార్చుకొని అభివృద్ధికి బాటలు వెయ్యాలని అధికారులకు ప్రజలు సూచిస్తున్నారు.

# మున్సిపల్ కమిషనర్లు ఉదయాన్నే వార్డుల్లో తిరగాలి: పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్.

సంగారెడ్డి : జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు ఉదయాన్నే వార్డుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని మున్సిపాలిటీల, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష జరిపారు. జిల్లాలో వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గత జూన్ నుండి చేపట్టిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ జోన్లు ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు. యాక్షన్ ప్లాన్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్లు అన్ని వార్డులలో శానిటేషన్ ప్రణాళికల ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు . పట్టణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బంది అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ స్వచ్ఛ ఆటోల్లో ప్రతిరోజు వార్డుల్లో తిరిగి చెత్త సేకరణ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఉదయాన్నే వార్డుల్లో తిరిగి సమస్యలు పరిష్కరించాలన్నారు. వనమహోత్సవం ప్రకారం అన్ని మున్సిపాలిటీలలో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మున్సిపాలిటీలలో పెండింగ్ ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు,డ్రైనేజీలను గుర్తించాలని డ్రైనేజీల్లో మీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాలకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పాత భవనాల ముందుగా గుర్తించాలన్నారు. భవనాలు నుండి ప్రజలను కాళి చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మున్సిపాలిటీలలో, హెచ్ఎండిఏ లలో ఉన్న అన్ని పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని మునిసిపల్ కమిషనర్లు సూచించారు.





# పంజాగుట్ట వద్ద డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడిన లారీ.. కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

హైదరాబాద్: హైదరాబాద్ పంజాగుట్టలో రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం ఉదయం 5.30 గంటల సమయంలో వేగంగా దూసుకొచ్చిన లారీ పంజాగుట్ట మెట్రో స్టేషన్ వద్ద డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అమీర్‌పేట నుంచి ఖైరతాబాద్ వైపు పురుగుల మందు లోడుతో వెళ్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు వెల్లడించారు. డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారని తెలిపారు. లారీలో ఉన్న పురుగుల మందు కాటన్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్రేన్ సహాయంతో లారీని పక్కకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు.





## తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర



**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం 1వ డివిజన్‌లోని శివసాయినగర్ కాలనీలో తడి, పొడి చెత్త, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. 2వ డివిజన్‌లోని గాయత్రినగర్ కాలనీలో అండర్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకటరెడ్డి, వార్డు ఆఫీసర్ ఆదర్శ్‌కుమార్‌పాల్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

రాజేంద్రనగర్: ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.8 వేల జరిమానా విధిస్తూ రాజేంద్రనగర్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్ రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గగన్‌పహాడ్ ప్రాంతంలో ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కుటుంబం నివాసం ఉంటోంది. వీరికి ముగ్గురు ఆడ పిల్లలు. అదే ప్రాంతంలో ఉంటున్న బిహార్‌కు చెందిన రంజిత్ సింగ్ కూలీగ పని చేసేవాడు. 2019 మార్చి 22న మూడేళ్ల బాలిక ఇంటి ముందు ఆడుకుంటుండగా రంజిత్ సింగ్ ఆమెను కిడ్నాప్ చేసి సమీపంలోని మామిడికుంట చెరువు వద్దకు తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం చిన్నారిని అక్కడే వదిలి పారిపోయాడు. చిన్నారి కనిపించకపోవడంతో గాలింపు చేపట్టిన కుటుంబ సభ్యులు కుంట సమీపంలో ఆమెను గుర్తించారు. చిన్నారి లైంగికదాడి విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు శంషాబాద్ ఆర్‌జీఐ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు రంజిత్ సింగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణ చేపట్టిన ఫోక్సో కోర్టు న్యాయమూర్తి అంజనేయులు నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.8 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. బాధితురాలికి రూ.3 లక్షలు పరిహారం చెల్లించాలని న్యాయసేవాధికార సంస్థకు సిఫారసు చేశారు.

# ఆధ్యాత్మికతతో నే మానసిక ప్రశాంతత నెలకొంటుంది

**శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన కర పత్రిక ఆవిష్కరణ**

**స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత నెలకొంటుందని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం ఆనంద్ బాగ్ చౌరస్తాలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమి గురువారం నుంచి శ్రావణ శుద్ధ పౌర్ణమి వరకు 05 ఆగస్టు 2025 నుండి 09 వ తేది వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు .ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. 5వ తేదీ మంగళవారం కోయిల అల్వార్ తిరుమంజనం అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం పల్లకి సేవ స్వస్తి వాచకం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం , ఋత్వీక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటాదివాసం ఆరగింపు మంగళాశాసనం తీర్థప్రసాద గోష్టి 6 వ తేదీ బుధవారం గరుడ హెూమం 7వ తేదీ గురువారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు అనంతరం స్వామివారి కళ్యాణ మహెూత్సవం,సాయంత్రం 6 గంటలకు కు హనుమత్ సేవ రథోత్సవం 8వ తేదీ శుక్రవారం సుదర్శన హెూమం మహా పూర్ణాహుతి చక్రస్నానం, వసంతోత్సవం, మహాకుంభ సంప్రోక్షణ ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం శ్రీ పుష్పయాగం ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి 9వ తేదీ శనివారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు మంగళా శాసనము,ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు,ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్ , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్ , పి గణేష్, ఎం హేమంత్ కుమార్, జి శ్రీధర్, వి రవీందర్ రెడ్డి,వి అగోండ,అనిత, పద్మావతి, రత్నాకర్ రావు,సురేష్ కుమార్ సింగ్ మాజీ చైర్మన్ రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఆలయ మాజీ ధర్మకర్త ఎమ్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.


# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతాం

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 18(క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ పాల్గొని,మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండల పరిధిలోని జెడ్పిటిసి 13 ఎంపీటీసీ లతో పాటుగా అన్ని గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులని గెలిపించుకునే దిశగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపుమేరకు స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం మన లక్ష్యం సాధించుకోవడం కోసం రానున్న రెండు రోజులలో అనగా ఈనెల 19,20 తేదీలలో ప్రతి ఎంపీటీసీ పరిధిలో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భాస్కర నరసింహ గౌడ్,వంగరి రఘు,దాసోజు వెంకటాచారి,తంగెళ్ల సత్తయ్య,జక్కర్తి బిక్షపతి, ఆత్కూరి రాములు,బండమీది కిరణ్, సంపతి సుధాకర్ రెడ్డి,ఎలిజాల శీను,కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,గొల్లూరి యాదగిరి సాగర్,ఉష్కాగల గిరిబాబు గౌడ్, జక్కర్తి నరసింహ, బూస శ్రీను,గూడెల్లి బాలరాజ్,కొర్ర నరేందర్ నాయక్,హాథిరాం నాయక్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,బద్దం యాదయ్య గౌడ్, జర్పుల వినోద్ కుమార్,గుండె మల్లేష్ యాదవ్,వంటల గణేష్ యాదవ్, మెగావత్ చందర్ నాయక్, వాంకుడోత్ హతీరామ్ నాయక్, సంపత్ నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు




**సంస్థాన్ నారాయణపురం, జూలై 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్రి నరసింహ, సీనియర్ నాయకులు అందోజు శంకరాచారి, చిలువేరు బిక్షం గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్, మాజీ సర్పంచులు మైల యాదవ రెడ్డి, కట్టెల బిక్షపతి, పాండురంగ నాయక్, ఏర్పుల అంజమ్మ, దోనూరు శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఈసం యాదయ్య, శివరాత్రి కవిత విద్యాసాగర్, గడ్డం పెంటయ్య, నాయకులు రాసాల వెంకటేష్,ఎడ్ల సత్తయ్య, జక్కిడి యాదిరెడ్డి,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు సరిపడా భోజనం అందించాలి

**బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు**

**నలపరాజు రమేష్....**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బాలుర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నన భోజనం సరిపడ అందడం లేదని విషయం తెలుసుకున్న బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ శుక్రవారం రోజున పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ నిర్వహించారు.అనంతరం పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో కాసేపు మాట్లాడి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆడెపు సురేష్,విద్యార్థి విభాగం అధ్యక్షులు పగిళ్ల శ్రీకాంత్,గుమ్మాల ప్రవీణ్,నోముల సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికి ధైర్యం నింపిన మిత్రులు

**ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన స్నేహితులు**


**సంస్థాన్ నారాయణపురం, జూలై 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రానికి చెందిన కిష్టం పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.వారి కుటుంబాన్ని తన కుమారుడి స్నేహితులు పరామర్శించి 40,400/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ మిత్రునికి మా నుండి ఎలాంటి ఇబ్బంది ఉన్న సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ఎవరూ లేరని బాధపడొద్దు మేమున్నామంటూ స్నేహితులు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.స్నేహానికి నిదర్శనం ఇదే అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు తదితరులు పాల్గొన్నారు



# గణితంపై పట్టు సాధించి మంచి ఫలితాలు సాధించండి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

- విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా మంచి ఫలితాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని జెడ్‌పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ గణితంపై పట్టు సాధించేందుకు సులభమైన ఫార్ములాలు, స్మార్ట్ ట్రిక్స్ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని మంచి ఫలితాలను సాధించాలని ప్రోత్సహించారు. అలాగే, విద్యాధికారులకు పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన, ఆకర్షణీయమైన పాఠశాల వాతావరణం కల్పించాలన్నారు. అదేవిధంగా, పెబ్బేరు లోని వెనకబడిన కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ మౌలిక వసతులను, విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతి గృహంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసిల్దార్ మురళి, ఎంపీడీవో, ఏఎంఓ మహానంది, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హామీలు గణం.. అమలు శూన్యం

- కాటారం రైతుల గోస మంత్రికి పట్టదా
- నాట్లు కాకముందే యూరియా కోసం తిప్పలు
- రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** ఓట్లు వేసిన ప్రజలకు అండగా నిలిచి వారి ఆకలి తీర్చాల్సిన బాధ్యత నాయకుడిపై ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం క్యూలైన్‌లో నిల్చున్న రైతులను కలిసి వారితో మాట్లాడారు. రెండు మూడు రోజులుగా యూరియా కోసం లైన్‌లో నిల్చుంటున్నామని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలను, సమస్యలను ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు చెప్పినా స్పందించడం లేదన్నారు. ఇంత పెద్ద సమాజంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న వ్యవసాయకూలీలు, రైతులు, కార్మికులు మూడు ఓట్లు ఉన్న మీ కుటుంబాన్ని అనేక మార్లు ఆదరించి అవకాశం కల్పించినా మా గురించి ఆలోచన చేయడం లేదని చెప్తున్నా పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు, ఎప్పుడుఓట్లు వచ్చినా కాటారం మండల ప్రజలకు దుద్దిళ్ల కుటుంబానికి వేలలో మెజార్టీ ఇస్తున్నారని, మెజార్టీ ఇచ్చే కాటారం ప్రజల గోస మంత్రికి పట్టదా అని ఆయన ప్రశ్నించారు. అధికారం, మంత్రి పదవి వచ్చేందుకు కారణమైన కాటారం ప్రజల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడం మూలంగా ఇంకా పూర్తి స్థాయిలో వరి నాట్లు కాలేదని, ఈ సమయంలోనే రైతులు ఇలా క్యూలైన్‌లలో రోజుల తరబడి నిలబడితే నాట్లు పూర్తి అయితే ఇంకా పరిస్థితి ఎలా ఉంటుందో మంత్రి ఆలోచన చేయాలన్నారు. దేశంలో తమ కుటుంబానికే కోట్లు సంపాదించుకుని ప్రజలను గాలికివదిలేసే నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం మంథని ఎమ్మెల్యే అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సీజన్‌లో రైతులకు పచ్చిరొట్టే విత్తనాలు, పప్పు దినుసుల విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే స్పందించి వరినాట్లు పూర్తయే సమయానికి రైతులకు సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మాజీ విద్యుత్ శాఖ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాలలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా జిల్లాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, నాయకులు కోనేటి ఎల్లయ్య, జిట్టా శేఖర్ ఆవుల ఆనంద్, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, కమ్మంపాటి నరసింహ, రామగిరి జనార్దన్ రావు, మడూరి రవీందర్ రావు, పోలోజు కన్నయ్యచారి, కూనూరు శంకర్, రాములు, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో బోరు వేయించిన

- బీజేపీ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని నాగంవారిగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ బోర్లలో నీళ్లు అడుగంటి పోవడంతో గత రెండు నెలలుగా నీళ్ల లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నాగవారిగూడెం గ్రామ ప్రజలు సుర్వి రాజు గౌడ్ దృష్టికి తీసుకురాగా! గత మూడు రోజుల క్రితం తన సొంత నిధులతో బోరు వేయించి నేడు అట్టి బోరులో మోటారు బిగించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా నాగవారిగూడెం గ్రామ ప్రజలు సంతోషంతో రాజు గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు రావడం ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో అల్లందేవి చెర్వు గ్రామపంచాయతీ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తాను ముందుండి ఆ సమస్యను తీరుస్తానని అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వంటల గణేష్ యాదవ్, ముక్కర్ల స్వామి యాదవ్, జక్క నర్సిరెడ్డి, వంటల ముత్యాలు యాదవ్, దోనూరు యాదిరెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, బొచ్చు అంజయ్య యాదవ్, ఒట్టికోటి వెంకటయ్య, బద్దుల యాదయ్య మేకల రాములు, ఎలిమినేటి రాజేందర్ రెడ్డి, ఎలిమినేటి శ్రీనివాసరెడ్డి, వంటల లింగస్వామి యాదవ్, జక్క భరత్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ బుద్ధుడు ఆధ్వర్యంలో సుదర్శన క్రియ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** యోగా ప్రాణామాయం ధ్యానం సుదర్శన క్రియ వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నిద్ర నాణ్యత కూడా పెరుగుతుందని శ్రీనివాసరావు గురూజీ అన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు సారథ్యంలో చిట్యాల లోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో శుక్రవారం ప్రారంభమైన మెడిటేషన్, సుదర్శన క్రియ శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా తరగతికి హాజరైన వారికి పలు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కల్పించారు. మానసిక ప్రశాంతత పెరిగి ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. కింద కూర్చోలేని వారు కూడా కుర్చీలో కూర్చొని యోగ చేయవచ్చని సూచించారు. బైపాస్, స్టంట్ చేయించుకున్న వారు సైతం తరగతులకు హాజరై తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచు కోవచ్చని అన్నారు. మన అందరి లక్ష్యం మాత్రల ఉపయోగం లేని జీవితం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు



## మొక్కల పంపిణీ కార్యక్రమం చిట్యాల



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో 2025-26 వన మహోత్సవం సందర్భంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున గ్రామంలో ఇంటింటికి పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్ లు పంపిణీ చేసి మొక్కలు బ్రతికే విధంగా చూడాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి, కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, నాయకులు పల్లపు బుద్ధుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కిష్టం పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న రాపర్తి సురేష్ గౌడ్ 5000/- రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.. యొక్క కార్యక్రమంలో చిలువేరు బిక్షపతి, రాసాల వెంకటేష్, జక్కిడి యాదిరెడ్డి,ఉప్పల ఆంజనేయులు, ఎడ్ల సత్తయ్య, బొడ్డుపల్లి బిక్షపతి, గుజ్జుల బాలయ్య, గుజ్జుల మునయ్య,కిష్టం శ్రీరాములు, భూపని సంజీవులు, కిష్టం దశరథ, కిష్టం దుర్గయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ రవికి ఆర్థిక సహాయం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల ఫోటో & వీడియో గ్రాఫర్ మండల ఉపాధ్యక్షులు బయ్యా రవి 10 రోజుల క్రితం తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు జారి కింద పడడం జరిగింది . అతని తలకు దెబ్బ తగలడం వలన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. చిట్యాల మండల యూనియన్ సభ్యులు 17000/ రూపాయలను అతనికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవనబోయిన సైదులు యాదవ్, కోశాధికారి చొప్పరి లింగస్వామి, కుటుంబ భరోసా ఇంచార్జ్ సిలవేరు కృష్ణ, చిరబోయిన రవి,ఆవుల ఆనంద్, బెక్కంటి సతీష్, రావుల నరేష్ తదితరులు పాల్గొన్నారు



# కుక్కలకు కుటుంబ నియంత్రణ!

- విజయవంతంగా సాగుతున్న ప్రక్రియ
- ఆపరేషన్ కోసం ఒక కుక్క కోసం 1650 రూపాయలు ఖర్చు చేస్తున్న అధికారులు
- శస్త్ర చికిత్స,వ్యాక్సినేషన్ అనంతరం తెచ్చిన చోటుకే..



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వీధి కుక్కల బెడద నివారణకు వనపర్తి మున్సిపల్ సిబ్బంది పకడ్బందీగా చ ర్యలు చేపడుతున్నారు. పట్టణంలోని వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తున్నారు. వీధిలోని కుక్కలను పట్టుకెళ్లి ఎనిమల్ కేర్ సెంటర్లో శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు. వార్డుల వారీగా కుక్కలను తీసుకెళ్లి శస్త్ర చికిత్స చేసిన తర్వాత యాంటి రేబిస్ వ్యాక్సిన్ వేస్తున్నారు. వారం రోజులపాటు అక్కడే ఉంచుకుంటున్నారు. తర్వాత తీసుకువచ్చిన వార్డులోనే వదిలేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని 15 రోజుల నుండి విజయవంతంగా నిర్వహిస్తునారు.. కుక్కలను చంపేందుకు అనుమతి లేకపోవడం, వాటి సంతతి పెరగకుండా చేసేందుకు మాత్రమే అవకాశం ఉండడంతో కుక్కల దాడులను అధికారులు నివారించలేక పోతున్నారు. కుక్కలకు కు.ని ఆపరేషన్లను చేసిన అనంతరం యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేస్తుండడంతో, వ్యాక్సిన్ వేసిన కుక్కలు ప్రజలను కరిచినా ప్రమాదం ఉండదని వైద్యులు పేర్కొంటున్నారు. అయితే కుక్కల్లో దేనికి రేబిస్ వ్యాక్సిన్ వేశారో తెలియక పోవడంతో కుక్కకాటుకు గురైన వారు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ను వేసుకోవడంతోపాటు, ఆ గాయానికి చికిత్స కోసం ఆస్పత్రులకు వెళ్తున్నారు. కుక్కలు కరవకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**పట్టణంలో కేంద్రంలో600 కుక్కలు..**

జిల్లా కేంద్రంలోని 33 వార్డుల్లో 600 కుక్కలు ఉ న్నట్లుగా మున్సిపల్ అధికారులు గుర్తించారు. ఇందులో ఇప్పటికే 125 కుక్కలను పట్టుకెళ్లి జిల్లా కేంద్రంలోని డంపింగ్ యార్డు పక్కన నిర్మించిన ఎని మల్ కేర్ సెంటర్కు తరలించారు. అన్ని వసతులతో కూడిన ఈ కేంద్రంలోనే కుక్కల కోసం ప్రత్యేకంగా శస్త్రచికిత్స గదిలు ఏర్పాటు చేశారు. శస్త్రచికిత్సల అనంతరం ఐదు రోజుల వరకు పశు వైద్యాధికారి పర్యవేక్షణలోనే ఉండేలా బోన్లు ఏర్పాటు చేశారు. కుక్కలను పట్టుకెళ్లిన మొదటి రోజున పూర్తిగా వాటికి విశ్రాంతి ఇచ్చిన తరువాత రోజు వాటికి ఎలాంటి వ్యాధులు ఉన్నాయో తెలుసుకుంటారు. వాటికి సంతానం కలగకుండా శస్త్ర చికిత్స చేసి, నాలుగైదు రోజులపాటు అక్కడే బోనులో ఉంచి, ఆహారం అందిస్తున్నారు. యాంటీ బయోటిక్ ఇంజక్షన్, పెయిన్ కిల్లర్ మందులతోపాటు, నట్టల నివారణ మందు, యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇస్తున్నారు. ఐదు రోజుల తరువాత ఆ కుక్కలను ఎక్కడి నుంచి పట్టుకు వచ్చారో తిరిగి అదే వార్డులోకి చేరుస్తున్నారు.

**శస్త్రచికిత్స చేసినట్లు తెలిసేలా..**

ఏ కుక్కకు శస్త్ర చికిత్స, వ్యాక్సిన్ వేశారో గుర్తించేలా కుక్క ఎడమ చెవి దగ్గర చివరి భాగం కొంత కత్తిరిస్తున్నారు. వీటన్నింటిని నిర్వర్తించేందుకు పశు వైద్యాధికారితోపాటు, ప్రత్యేక సిబ్బందిని నియమించి అందుబాటులో ఉంచారు. ఒక్కో కుక్కకు రూ.1,650 చొప్పున చెల్లిస్తున్నారు. వీధి లోని కుక్కలను వార్డుల నుంచి తీసుకెళ్లిన ఐదు రోజుల వరకు ఆ వార్డులోని ప్రజలు కుక్కల బెడద తప్పిందని అనుకునేలోపు, శస్త్ర చికిత్సలు పూర్తి చేసుకుని తిరిగి అదే వార్డుల్లో కనబడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వా టికి వ్యాక్సిన్ వేసినా అవి కరుస్తుండడంతో గా యపడుతున్నామని ప్రజలుపేర్కొంటున్నారు. వెంకటేశ్వర్లు... వనపర్తి మున్సిపల్ కమిషనర్

వీధి కుక్కలకు సంతానం కలగకుండా శస్త్రచికిత్స చేసి యాంటి రేబిస్ వ్యాక్సిన్ వేస్తున్నాం. మాకు కుక్కలను చంపేందుకు, ఇతర చోటుకు తరలించి వదిలేసే అధికారం లేదు. కేవలం శస్త్రచికిత్స చేసి, తిరిగి అదే చోట వదిలేయాలన్న ఆదేశాలు న్నాయి. కుక్కల సంతతిని పెరగకుండా చూడడం కోసమే ఎనిమల్ కేర్ సెంటర్లో వాటికి కు.ని ఆపరేషన్లను చేయిస్తున్నాం. యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేస్తున్నందున ఆ కుక్కలు కరిచినా రేబిస్ సోకే ప్రమాదం ఉండదు.

# ఎక్సైజ్ దాడులు

**14 లీటర్ల నాటుసారా, బైక్ స్వాధీనం: కేసు నమోదు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రభుత్వ నిషేధిత నాటు సారా తయారు చేసినా.. విక్రయించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. నియోజకవర్గం పరిధిలోని వెల్దండ మండలం దొంగల గుట్ట తండా, జె పల్లి, పోచమ్మ తండాలో శుక్రవారం జరిపిన దాడుల్లో సుమారు 400 లీటర్ల బెల్లం ధ్వంసం చేసి, ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వంగూరు మండలం సోమల తండా నుండి కోనేటిపూర్ కు కొర్ర దీప్లా అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న 14 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దాడుల్లో కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది రఘు, మహేష్, నార్య పరశురాం ఉన్నారు.



## మైనర్ బాలికపై అత్యాచారయత్నం - నిందితునికి 5 ఏళ్ల శిక్ష

- పోక్సో కోర్టు తీర్పు.. రూ.5,000 జరిమానా

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో 7 ఏళ్ల బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితుడు ఆకుల వీరేశంకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా విధిస్తూ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి జయంతి తీర్పు తెలిపింది. ఈ ఘటన 12-11-2018న చోటుచేసుకుంది. ట్యూషన్కు వెళ్లిన బాలికను నిందితుడు గదిలోకి తీసుకెళ్లి దాడి చేయబోయాడని ఫిర్యాదుపై గుమ్మడిదల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ వేశారు. కేసు 376 ఆర్/డబ్ల్యు 511 ఐపీసీ, సెక్షన్ 12 పోక్సో యాక్ట్ కింద నడిచింది. తీర్పు తర్వాత జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ కేసును న్యాయపరంగా బలపరిచిన అధికారులను అభినందించారు.

# కబ్జాలో రామ్‌నగర్ - ధర్మారం రహదారి

**ఆక్రమణతో 800 ఎకరాల రైతులకు రవాణా కష్టాలు** | **మండల తహసీల్దార్ పరమేశంకు పిర్యాదు**

**వెంటనే సర్వే చేసి ఆక్రమణ తొలగించాలంటూ రైతుల డిమాండ్** | **పరిష్కారం లేని పక్షంలో రైతు పోరాటం తప్పదని హెచ్చరిక**

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని రామ్‌నగర్ నుంచి ధర్మారం వెళ్లే రహదారి కబ్జాకు గురైందని గ్రామ రైతులు మండల తహసీల్దార్ పరమేశంకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.. రెవిన్యూ నక్షలో ఈ రహదారి స్పష్టంగా ఉన్నప్పటికీ, వర్మ అనే వ్యక్తి రహదారిని చెడగొట్టి సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ రహదారి ద్వారా రామ్‌నగర్%-%ధర్మారం ప్రాంతాల్లోని సుమారు 800 ఎకరాల వ్యవసాయ భూములకు రవాణా సౌకర్యం ఉంటుందని అన్నారు. పంట సీజన్‌లో విత్తనాలు, ఎరువులు, ధాన్యం తరలింపుతో పాటు పశువుల రవాణా కూడా ఈ మార్గంపైనే ఆధారపడి ఉన్నట్లు తెలిపారు. కానీ ఈ రహదారిని కబ్జా చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే సర్వే చేసి, ఆక్రమణ తొలగించి, రహదారి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది రైతులు



నష్టపోతున్న ఈ అంశాన్ని అధికారులు వెంటనే పరిష్కరించాలని. లేనిపక్షంలో రైతు పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. దఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘాల నాయకుడు మద్దుల బాల్రెడ్డి, గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, శ్రావణ్ రెడ్డి, రాహుల్ యాదవ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న కన్నెర్ర..!

**అధిక ధరలకు క్రిమి సంహారక మందుల విక్రయాలు..**

**మండలంలో ఇష్టానుసారంగా పెస్టిసైడ్ దుకాణం దారులు..**

**రహదారిపై బైఠాయించి నిరసన తెలిపిన రైతులు.**


**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి జీరో బిల్లు పై అధిక ధరలకు రైతన్నకు దుకాణా దారులు క్రిమిసంహారక మందులను విక్రయించడాన్ని నిరసిస్తూ రైతన్నలు కన్నెర్ర చేశారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన రైతు క్రిమి సంహారక మందు కోసం మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీనివాస్ నాగలి పెస్టిసైడ్ అండ్ ఫర్టిలైజర్ వ్యాపార సముదాయ వెళ్లి పిచికారి చేయడానికి మందులు కొనుగోలు చేశాడు. నిర్వాహకుడు సదరు రైతుకు అధిక ధరకు కంప్యూటర్ ద్వారా జీరో బిల్లుతో క్రిమిసంహారకమందును విక్రయించాడు. విషయాన్ని గమనించిన సదరు రైతులు షాపు యజమానిని నిలదీయడంతో సరైన సమాధానం రాకపోవడమే కాక సదరు దుకాణాదారుడు రైతులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అధిక ధరలకు క్రిమిసంహారక మందులను విక్రయిస్తున్నారని షాపు యజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని షాద్ నగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగి నిరసన తెలిపారు. సంబంధిత షాపు యజమానిపై వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.రైతుల ఆందోళన గురించి తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి శిరీష తాత్కాలికంగా షాపును మూసివేయాలని, ఇప్పటివరకు వ్యాపార సముదాయంలో జరిగిన లావాదేవీలు, స్టాకు సంబంధించిన వివరాలు వెల్లడించాలని ఆదేశించడంతో శ్రీనివాస్ నాగలి పెస్టిసైడ్ అండ్ ఫర్టిలైజర్ దుకాణాన్ని మూసివేశారు.

**ఇష్టానుసారంగా ఫర్టిలైజర్ యజమానులు...**





మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఫర్టిలైజర్ యజమానులు ఇష్టానుసారంగా అధిక ధరలకు క్రిమిసంహారక మందులను విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. నామమాత్రంగానే వ్యవసాయ అధికారులు దాడులు చేస్తున్నారని ఇకనైనా రైతులకు ఇబ్బంది కలిగిస్తే ఫర్టిలైజర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయవలసిందిగా మండల ప్రజలు కోరుకుంటున్నారు



**బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్లో నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులు మాజీ మేయర్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిని, ఎఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం కాలనీలో జరగబోయే బోనాల పండగకి ఆహ్వానం అందజేశారు.బాలాపూర్ - (క్రైమ్ మిర్రర్)**

# జగదీశ్వర్ రెడ్డికి జన్మదినశుభాకాంక్షలు



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి, ప్రస్తుత సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, మర్రిగూడ మండల నాయకులు వారి నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారికి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరితానగేష్, శివన్నగూడ మాజీ సర్పంచ్ లింగంగౌడ్, తమ్మడపల్లి మాజీ సర్పంచ్ అయిలి లక్ష్మినర్సింహ, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చండూరు, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చండూరులో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొని స్థానిక చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత జగదీశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీ చండూరు మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న,కొత్త పాటి సతీష్, రాష్ట్ర నాయకుడు యత్తపు మధుసూదన్,మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, కౌన్సిలర్ కోడి వెంకన్న, యువజన అధ్యక్షుడు ఉజ్జిని అనిల్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగోని వెంకన్న గౌడ్, తేలు కుంట్ల చంద్రశేఖర్ ,తేలు కుంట్ల జానయ్య, మాధగోని వెంకటేశం, నరేష్, దశరథ, స్వామి, రామన్న, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** లయన్స్ క్లబ్ నూతనకల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తాళ్ళ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం తండు సత్యనారాయణ కుమారుడు తండు మహేష్ జ్ఞాపకార్థం 25 వేల రూపాయల ఆర్థిక సహకారంతో నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ విద్యకు పునాది పాఠశాల స్థాయిలోనే సక్రమంగా అందేలా చూడాలని, క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసి మీరు నలుగురికి సహాయం చేసే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బందు కృష్ణయ్య, ప్రధాన కార్య దర్శి నాగం సుధీర్ రెడ్డి, కోశాధికారి బయ్యు రవీందర్ ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ ఏలేటి నారాయణరెడ్డి జిఈటి షేక్ నాగుల్ మీరా, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ సాబాది వెంకట్ రెడ్డి, జెడ్ సి కొండపల్లి లక్ష్మారెడ్డి ఆర్.సి కొండే సంతోష్ మరియు పాఠశాల అధ్యాపకులు, గ్రామ ప్రముఖులు విద్యార్థిని - విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం : మద్ది రాజశేఖర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 111, 122 లోని మర్రివానికుంట చెరువు మొత్తం కబ్జా చేసి ప్లాటింగ్ చేపడుతున్నారని మరో సర్వేనెంబర్ 141 లో ప్లాటింగ్, సర్వేనెంబర్ 32 లోని హనుమాన్ దేవాలయ భూమి కబ్జా, సర్వే నెంబర్ 10 లోని స్మశాన వాటిక సంబంధించిన భూమి, సర్వేనెంబర్ 114 లో స్మశాన భూమికి హద్దులు పెట్టి భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు చేపట్టకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించిన రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి. మామిడిపల్లి గ్రామ ప్రజలు నెలకొన్న భూకబ్జాలపై గతంలో జిల్లా కలెక్టర్ కి ఆర్డిఓ కి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ బాలాపూర్ మండల ఎమ్మార్వో కి భూకబ్జాలపై ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమని ప్రభుత్వ భూములను కాపాడాలంటూ అధికారులకు ఫిర్యాదు చేస్తుండడంతో దారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రెస్టీజ్ కంపెనీ వైష్ణవి గ్రూప్ వారు తనపైకి దాడికి పాల్పడేందుకు ప్రయత్నించారని కావున నాకు ప్రాణహాని ఉందని తెలంగాణ డిజిపి, రాచకొండ కమిషనర్, మహేశ్వరం ఎసిపికి ఫిర్యాదు చేయడం జరిగిందని మద్ది రాజశేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# నారాయణ పాఠశాల లో విద్యార్థుల క్యాబినెట్ అవగాహన సదస్సు

- దేశానికి అవసరమైన నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశ నుంచే అమలు చేసుకోవాలి.
- ఏ జి ఎం వేణుగోపాల్, ఏ ఎస్ ఐ నన్నేమియా







**కూకట్ పల్లి, జూలై 18 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో మాధవరం కాలనీలో ఉన్న నారాయణ పాఠశాల ఈ.వి.ఎన్ బ్రాంచ్ లో విద్యార్థుల క్యాబినెట్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ నాయకులను ఎన్నిక చేసుకొని, నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం వేణుగోపాల్ , ఏ ఎస్ ఐ నన్నేమియా, హెడ్ కానిస్టేబుల్ హాజరయ్యారు. ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులంతా మంచి ప్రవర్తనతో కొత్త ఆలోచనలతో ప్రతి రంగంలో ఎదగాలి. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలు కూడా సంతరించుకోవాలి. భవిష్యత్తులో నాయకులుగా ఎదిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఏ ఎస్ ఐ ఎండి నన్నేమియా మాట్లాడుతూ దేశానికి అవసరమైన నాయకత్వ గుణాలు విద్యార్థి దశ నుంచే అభివృద్ధి చెందాలి. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాధ్యతతో ముందుకు సాగాలి అని సందేశం ఇచ్చారు. హెడ్ కానిస్టేబుల్ కూడా విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్వేతా మెడమ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలు పెంపొందుతాయి. సమాజంలో వారి పాత్ర గురించి అవగాహన కలుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కవిత, ఏ.ఓ. రోహిత్ కుమార్, ఉపాధ్యాయులు, ఈ సమావేశంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.

# గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యం



**బాలానగర్, జూలై 18 (క్రైమ్ మిర్రర్) :** 46 ఏళ్ల గుర్తు తెలియని మృతదేహం నర్సాపూర్ క్రాస్ రోడ్ వద్ద లభ్యమైనట్లు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలనగర్ పోలీసుల వివరాల ప్రకారం జీడిమెట్ల వెళ్లే బస్ స్టాప్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు ఆయన తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 46 ఏళ్లు ఉంటుందని, ఐదు అడుగుల ఎత్తు, ఒంటి పై గ్రీన్ కలర్ టీషర్ట్, నీలి రంగు ప్యాంటు ధరించినట్లు అయన తెలిపారు. కేసు నమోదు చేసుకొని బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు 8712663384 కి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

- చెరువుగట్టులో విజయ్ గౌడ్ అన్నదానం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్ లోని తన నివాసంలో మునుగోడు నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు..చెరువుగట్టులో అయితగొని విజయ్ గౌడ్ ఆధ్వర్యములో పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమం చేపట్టారు.మారగొని అంజయ్య గౌడ్ ,మేకల శ్రీనివాస్ రెడ్డి ,ఈద శరత్ బాబు ,అయితగొని విజయ్ గౌడ్ మండల నాయకులు పాల్గొన్నారు.



# కట్ట మైసమ్మ అమ్మవారికి బోనం సమర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఆషాడ మాసం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి తనయుడు కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా కట్ట మైసమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు. క్యాంపు కార్యాలయం నుంచి జిల్లెలగూడ కట్ట మైసమ్మ ఆలయం వరకు అశేష భక్తజన మధ్య ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ ప్రకారం సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు భోజనం అందించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ను తనిఖీ చేశారు. మెనూ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. హాస్టల్ లో 37మందికి 30 మంది విద్యార్థులు హాజరైనారు. కార్యక్రమంలో వార్డెన్ రాజు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారస్తులుగా మారాలి

- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ బంక్స్ ఏర్పాటు
- మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది
- బ్యాంకు లింకేజి ద్వారా 32.06 కోట్లు,12.99 కోట్ల వడ్డీ రాయితీ చెక్కు అందజేత
- ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న
- కోదాడ శాసన సభ్యురాలు
- నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**కోదాడ జులై 18 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ :మహిళలు వ్యాపారస్తులుగా మారేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ లోని మేళ్లచెర్వు కాశినాథమ్ పంక్షన్ హాల్ నందు జరిగిన కోదాడ నియోజకవర్గం లోని 6 మండలాల మహిళా సమాఖ్య సభ్యులతో ఇందిరా మహిళ శక్తి సంబరాలు -2025 లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎవరి మీద ఆధార పడకుండా స్వయంగా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఎస్ హెచ్ జి ల ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందిస్తుందని తెలిపారు. ఎస్ హెచ్ జి ల ద్వారా టైలరింగ్, డైరీ ఫారం, కోళ్ల ఫారం,ఇందిరా మహిళా శక్తి ద్వారా క్యాంటీన్స్, బస్సు లు, బ్యూటీ పార్లర్,మిల్క్ పార్లర్, ఫిష్ మొబైల్ వాహనాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లాంటివి ఏర్పాటు చేసుకొనేందుకు రుణం అందించి స్వయంగా ఆర్థికంగా మహిళలు బలోపేతం కావాలని తెలిపారు.త్వరలో గోదాం లు,మునగాలలో మహిళలకి పెట్రోల్ బంక్ , అనంతగిరి మండలం శాంతి నగర్ లో అలాగే మునగాల మండలం రేపాల గ్రామంలో సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామని వీటి ద్వారా మహిళలు వ్యాపారం చేసి కోటీశ్వరులుగా మారాలని ఆకాక్షించారు.స్త్రీ నిధి ద్వారా లోన్ తీసుకున్న గొండ్రియా ల గ్రామ లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఎంత ఆదాయం వస్తుందని అడగగా 92000 లోన్ తీసుకొని రెండు గేదెలు తీసుకొని ప్రతి నెల 9000 రూపాయలు ఆదాయం వస్తుందని రేణుక తెలిపారు.ప్రభుత్వ విద్యార్థులకి యూనిఫారం లు కుట్టినందుకు 1,78,000 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు.తదుపరి మహిళలకి ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన కల్పించాలని అలాగే ఎ వ్యాపారం ద్వారా ఎంత ఆదాయం వస్తుందో మహిళలకి తెలియజేయాలనీ అలాగే వ్యాపార శిక్షణ ఇవ్వాలని తెలిపారు.కోదాడ నియోజకవర్గం లో 5050 సంఘాలలో 51900 మంది సభ్యులు ఉన్నారని అలాగే మిగిలిన మహిళలు తప్పకుండా ఎస్ హెచ్ జి లో చేరాలనిసూచించారు. ప్రభుత్వం మీ ఆలోచనలకి అనుగుణంగా వ్యాపారం చేసేందుకు ప్రభుత్వం పెట్టుబడికి ఆర్థిక సహాయం అందిస్తుందని ప్రతి మహిళ 20,000 రూపాయలు నెలకి సంపాదించి మహిళా సాధికారత సాధించాలని ఆకాక్షించారు.తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ కొత్తగా ఎంపిక అయినా మహిళా సంఘ అధ్యక్షులకి, ఉపాధ్యక్షులకి శుభాకాంక్షలు తెలుపుతూ గతంలో కొన్ని తప్పులు జరిగాయని మరలా వాటిని పునరావృతం కాకుండా చూసుకోవాలని కొత్త అధ్యక్షులకి సూచించారు. ప్రభుత్వం మహిళా సంఘాలకి పెట్టుబడి సహాయం అందిస్తుందని మీరు మంచి ఆలోచనతో ఎ వ్యాపారం చేస్తే అధిక లాభాలు వస్తాయో ఎంపిక చేసుకొని వస్తే మీకు పెట్టుబడి సహాయం అందజేస్తామని తెలిపారు.ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు కి 64 లక్షల సహాయం అందిస్తామని దీని ద్వారా గ్రామాల నుండి ప్లాస్టిక్ సేకరించి కేటగిరిలావారీగా విభజించి రి సైకిలింగ్ చేసి వ్యాపారస్తులకి అమ్మాలని సూచించారు. గతంలో పెద్ద పెద్ద వారు పెట్రోల్ బంక్ లు నడిపారని త్వరలో మా మహిళచే 1.20 కోట్ల రూపాయలతో పెట్రోల్ బంక్ , 15 లక్షలచే ధాన్యం భద్రపర్చుటకి గోదాం లు నిర్మాణం, సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు కి పెట్టుబడి సహాయం అందజేస్తామని తెలిపారు.సమాజంలో స్థిరమైన మార్పు మహిళల ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రతి నెల సంఘం సభ్యులు మీటింగ్ లు నిర్వహించాలని, అలాగే మండల సమాఖ్య మీటింగ్ లకి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారులు హాజరు అయి తమ సమస్యలు తెలియజేయాలనీ సూచించారు. రూపాయి సంపాదించాలంటే ఎంత కష్టమో రూపాయి సేవ్ చేయాలన్నా అంటే కష్టం అని తెలిపారు. గతంలో బ్యాంకు రుణాలు తీసుకొని పిల్లల ఫిజ్ లు, ఇంట్లో అవసరాలు, అప్పులు తీర్చారు అని ఇప్పటి నుండి అలా చేయరాదు అని మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఎంబ్రాయిడరి మగ్గం వర్క్, టైలరింగ్,పచ్చళ్ళ తయారీ లాంటి వ్యాపారం ఎంచుకొని భయపడకుండా, ధైర్యంగా ఉండి, నమ్మకం తో వ్యాపారం చేసి లాభాల బాట పట్టాలని సూచించారు. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం తో 10,700 మంది నూతనంగా అడ్మిషన్ తీసుకున్నారని టీచర్లతో పాటు తల్లిదండ్రులు కుడా శ్రద్ధ పెట్టాలని తెలిపారు.మహిళలకి ఐరన్ లోపం తో బలహీనంగా ఉంటున్నారని బలంగా ఉంటేనే కుటుంబం బలంగా ఉంటుంది కాబట్టి మంచి పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడీ ల ద్వార అందిస్తున్నామని సూచించారు.

వచ్చే సంవత్సరం నాటికి ప్రతి మహిళా వ్యాపారస్తులుగా మారాలని సూచించారు.తదుపరి కోదాడ నియోజకవర్గం లోని బ్యాంకు లింకేజి ద్వారా 232 మహిళా సంఘాలకి 32.06 కోట్లు,3862 మహిళా స్వయం సంఘాలకి బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీ కింద 12,99,07,000 చెక్ ని సభలకి అందజేశారు.ఈ సమావేశంలో ది ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,ఇందిరా మహిళా శక్తి డైరెక్టర్ సునీత,ఎ పి డి సురేష్, ఎ పి యమ్ లు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో బాలుడు మృతి



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 18:** ఊర కుక్కల దాడి లో ఒక చిన్నారి బాలుడు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా, శివ్వంపేట మండల పరిధిలోని రూప తండాలో జరిగింది. శుక్రవారం నాడు రూప్ల తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం నితున్ ఇంటి సమీపంలో ఉన్న కిరాణం కొట్టులో కురుకురే కొనుక్కోవడానికి వెళుతుండగా ఊర కుక్కలు ఒకేసారి బాలుడు పై దాడి చేసి కరిచి గాయ పరిచాయి. ఇది గమనించిన తండవాసులు కుక్కలను తరిమికొట్టే ప్రయత్నం చేసిన తలకు మెడ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలున్ని నర్సాపూర్ ప్రభుత్వం హాస్పిటల్ కు తరలించారు. శరీరమంతా ఇన్ఫెక్షన్ సోకి దద్దుర్లు రావడంతో డాక్టర్లు చికిత్స చేసిన లాభం లేకుండా పోయింది. మృతి చెందిన బాలుడు నితున్ జన్మదిన వేడుకలు గురువారం జరిగి నట్లు స్థానికులు తెలిపారు. బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, తాండవాసులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఇలాంటి సంఘటనలు నర్సాపూర్ నియోజకవర్గ స్థాయిలో తరుచూ జరుగుతూనే ఉన్నాయి వీధి కుక్కలను ఎవరు కంట్రోల్ చెయ్యలేక పోతున్నారు.

## నేను కేసీఆర్ అంత మంచివాన్ని కాదు

- బిఆర్ఎస్ నాయకుల పై దాడిని ఖండించిన బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎంపీ వద్దిరాజు
- రాబోయేవి మన రోజులే అని కార్యకర్తలకు భరోసా

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** నేను కేసీఆర్ అంత మంచివాన్ని కానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల అల్వాల్లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో గాయపడిన గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్ ను శుక్రవారం గౌతమ్ నగర్ లోని కార్యాలయంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత టిఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత దాడులు ఎక్కువయ్యాయని తెలిపారు. పోలీసులు కూడా చట్టాన్ని పక్కనపెట్టి అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు. నేను కేసీఆర్ అంత మంచి వాడిని కాదని కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు వత్తాసు పలుకుతున్న పోలీసు అధికారుల పేర్లు కార్యకర్తలు, నాయకులు గుర్తుంచుకోవాలని రాబోయేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని అప్పుడు అందరి ఆట కట్టిస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో కేటీఆర్ తో పాటు గౌతమ్ నగర్ చేరుకుని రాము యాదవ్,ఆయన సతీమణి సునీతలను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ సందర్భంగా కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి తదితర ప్రముఖులు ఉన్నారు.

